17వ వసంతంలోకి
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 24 జూన్ 2024 పేజీలు 8

## చందానగర్‌లో

# టెన్షన్...టెన్షన్

**ఈ నెల 29 వరకు చందానగర్,మియాపూర్ పోలీస్ పరిధిలలో 144 సెక్షన్**




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మియాపూర్, చందానగర్ పోలీసుస్టేషన్ల పరిధిలో 144 సెక్షన్ విధించారు. ఈ నెల 29 అర్ధరాత్రి వరకు ఇది అమలులో ఉండనుంది. ఈ మేరకు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. మియాపూర్లో నెలకొన్న ఉద్రిక్తతల దృ్యాఎష్ట్యా ఈ చర్యలు చేపట్టారు. మియాపూర్లో వివాదాస్పదంగా మారిన భూములను అవినాష్ మహంతి పరిశీలించి బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం రాజధాని శివారులోని సర్కారు భూముల్లో గుడిసెలు వేసేందుకు మహిళలు యత్నించడం ఉద్రిక్తతకు దారి తీసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ ప్రశాంత్నగర్ సమీపంలోని సర్వే నంబరు 100, 101లో దాదావు 525 ఎకరాల్లో గుడిసెలు వేసేందుకు దాదావు 2 వేల మంది యత్నించగా అడ్డుకునే క్రమంలో పోలీసులు స్వల్ప లాఠీఛార్జి చేశారు. వారు పోలీసులపై రాళ్లు రువ్వడంతో ఆ ప్రాంతం రణరంగంలా మారింది. ఈ నేపథ్యంలో ఆదివారం 144 సెక్షన్ విధించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి, హెచ్ఎండిఏ అధికారులు, మాదావూర్ డిసిపి వినీత్ పోలీస్ రెవెన్యూ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి ఆమడ దూరం...

# సమస్యలతో సతమతం



- శ్రీ పాపిరెడ్డి కాలనీ రోడ్లు, డ్రైనేజీ లేక కాలనీ వాసుల అవస్థలు
- కనీస సౌకర్యాల కోసం నానా తిప్పలు
- కాలనీ ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా అభివృద్ధి మాత్రం శూన్యం
- వరద నీటితో చెరువులను తలపిస్తున్న వీధులు
- పట్టించుకోని అధికారులు - ప్రజా ప్రతినిధులు
- టాక్స్‌లు కడుతున్నాం మౌళిక సదుపాయాలు కల్పించడం లేదు
- అధికారుల తీరుపై కాలనీ వాసుల నిరసన

వివరాలు 3లో

# ఆలయాల ఈవోలను బదిలీ చేయాలి



**మంత్రిని కోరిన పరమేశ్వర్ రెడ్డి**

కాప్రా, మేజర్ న్యూస్. ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయా ల్లో ఏళ్ల తరబడి ఈవోలుగా కొనసా గుతున్న వారిని వెంటనే బదిలీ చేయాలని నియోజకవర్గం

మిగతా 3లో



# ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమైన ఎన్‌టిఏను రద్దు చేయాలి

- నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి
- తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొ. హరగోపాల్ డిమాండ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఒకే దేశం ఒకే పరీక్ష అనే విధానంతో బిజెపి ,ఆర్ఎస్ఎస్ లు కుట్రతో నూతన విద్యా విధానంలో భాగంగా నీట్ పరీక్ష ను తెచ్చి దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల భవిష్యత్తుపై బలవంతంగా రుద్దుతున్నారని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్ ఆరోపించారు. కొన్ని ఏళ్లుగా నీట్ పై తాము చేస్తున్న ఆందోళన నిజమైందని, దీనిని వెంటనే రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ. కె లక్ష్మీనారాయణ లతో కలిసి ఆయన మాట్లాడారు. జాతీయ విద్యా విధానంపై చర్చలు జరపకుండానే ఎన్ టి ఏ ద్వారా నీట్ ,నెట్ ,పీహెచ్డీ, పీజీ కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. దేశమంతా అంగీకరించిన కొఠారి కమిషన్ను తుంగలో తొక్కిన బిజెపి ఎన్ టి ఏ ను తెచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. 23 లక్షల మంది విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టనష్టాలకు ఓర్చి నీటి పరీక్షలు రాశారని అన్నారు. వారి కష్టాన్ని బూడిదలో పోస్తూ నీట్ పేపర్ ను లీక్ చేసి అంగట్లో సరుకుల్లా అమ్ముకున్నారని ఆవేదన చెందారు. కనుక నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫెడరల్ దేశంలో ఒకే పరీక్ష విధానం అన్ని రాష్ట్రాల విద్యార్థులకు సరితూగదని చెప్పారు. ఈ పరీక్ష నిర్వహణను రాష్ట్రాల ఇష్టానుసారానికి వదిలేయాలి తప్ప కేంద్ర పెత్తనం సరికాదని విజ్ఞప్తి చేశారు. పరీక్ష ఫెయిల్యూర్ పై ఎంక్వైరీలతో కాలయాపన చేయకుండా కేంద్రం తన తప్పును అంగీకరించాలని తెలిపారు. అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్లను హ్యాక్ చేసి పేపర్స్ ను అవుట్ చేసే అవకాశం 100% ఉంటుందని తెలిపారు. కనుక ఒకే దేశం ఒకే పరీక్ష విధానానికి స్వస్తి పలికి నీట్ పరీక్ష విధానంపై రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలని కోరారు. మళ్లీ ఎన్ టి ఏ ఆధ్వర్యంలో నీటి పరీక్ష నిర్వహించినా, విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదన్నారు. కనుక ఎన్టీఎను శాశ్వతంగా రద్దు చేయాలని.. నీట్ పరీక్ష నిర్వాహనను రాష్ట్రాలు చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం అధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కే నారాయణ, ఎం ఎన్ కిష్టప్ప ,టిపిటిఎఫ్ అధ్యక్షులు వై అశోక్ కుమార్, ప్రకాష్ రావు, డిటిఎఫ్ అధ్యక్షులు ఎం సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి, పి వై ఎల్ ప్రధాన కార్యదర్శి కే రవిచందర్, పిడిఎస్యు నేతలు అజిద్, మహేష్, విజయ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# వనస్థలిపురంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

## కార్యక్రమంలో పాల్గొన్న సామ రంగారెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పోలింగ్ బూత్ నెంబర్ 299, 3వందల బూత్‌లలో బూత్ అధ్యక్షులు బద్దం రాంరెడ్డి, మధుకర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందారన్నారు నెహ్రూ సోషలిజానికి భిన్నంగా జనసంఘ్ పార్టీ స్వేచ్ఛా మార్కెట్ విధానానికి మద్దతు పలికిందన్నారు. దేశం మొత్తానికి హిందువులు, ముస్లింలకు ఒకే విధమైన పౌర స్మృ ఉండాలని ఉద్ఘాటించారు. గోహత్య, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి




కల్పించే 370 రాజ్యాంగ ప్రకరణపై కూడా వ్యతిరేకత చూపించారన్నారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారతీయ జాతీయ కాంగ్రెస్ విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, నరసింహారావు, క్రాంతిగౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్‌గౌడ్, రాజ్‌కుమార్, బద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ




ఎల్ బి నగర్మే, జర్ న్యూస్ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని రాష్ట్ర సహజ యోగ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరి కృాఎష్ణ అన్నారు. ఈనెల 28వ తేదీన సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న సహజ యోగ ధ్యానం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరీ కృాఎష్ణ మాట్లాడుతూ మాతాజీ నిర్మల దేవి స్థాపించిన సహజ యోగ నేడు సుమారు 170 దేశాల్లో వ్యాప్తిచి సహజ యోగ ధ్యాన కేంద్రాలను స్థాపించబడ్డాయి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది కుల మత ప్రాంత వయసుతో సంబంధం లేకుండా సహజ యోగ సాధన చేస్తూ తాము ఎదుర్కొంటున్న శారీరక మానసిక భావోద్వేక సమస్యలను పరిష్కరించుకుంటూ ఆధ్యాత్మికతమైన సంతృాఎప్తిని పొందుతున్నారని అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి మనిషికి సహజ యోగ ద్వారా వచ్చే ప్రశాంతతను ఆనందాన్ని అందించడానికి హైదరాబాద్ రీఅలైజేషన్ టూర్ ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. జూన్ 26 నుండి 30 వరకు సుమారు 500 మంది ప్రతినిధులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు దేశాల నుండి అతిధులు వచ్చి పాల్గొన్న పతున్నారని తెలిపారు. ఈ నాలుగు రోజులు ఉదయం నుండి సాయంత్రం నాలుగు వరకు సహజ యోగ పరిచయ కార్యక్రమాలు ట్రెస్ మేనేజ్మెంట్ సెషన్ ను వివిధ కళాశాలలో పాఠశాలలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆర్డినేటర్లు మల్లారెడ్డి, రామ్మోహన్ రావు ,సుబ్బిరెడ్డి, కమిటీ మెంబర్స్ సుప్రజ, సభ్యులు సునీల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

### కాలనీల్లో పర్యటించిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి వరద నీటి ప్రాంతాల పర్యవేక్షణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఆదివారం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. పలు కాలనీల్లో వరద నీటి ప్రాంతాలను పర్యవేక్షించి ఎక్కడ వర్షపు నీరు నిల్వ ఉండాకుండాతగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎమ్‌సి సిబ్బందికి తెలిపారు. వరద నీరు సాఫిగా వెల్లే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలనీల వాసులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. చెత్తను చెత్త రిక్షాకే వేయాలని, ఖాళీ స్థలాలు, వీధుల్లో చెత్త వేసే వారిపట్ల తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### మురుగునీరు,త్రాగునీరు సమస్యల పరిష్కారానికీ జలండలి జిఎమ్‌డికీ వినతుల నివ్వండి : ఎమ్ఎల్ఏ మర్రి

అల్వాల్, మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి నియోజక వర్గం, జి. హెచ్. ఎమ్. కట్. ఆల్వాల్ సర్కిల్ అన్ని డివిజనలా కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్లు, ఉద్యమ కారులు, బి. ఆర్. ఎస్. పార్టీ డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధం సంఘాల నాయకులు, మహిళా ప్రతినిదులు, కార్యార్తలు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు,భస్తీల లో గల మురుగునీటీ పారుదల, మంచినీటి సరఫరా, జలమండలి సంబంధిత పరిధిలోని ప్రజా సమస్యల పరిషకారాన్ని కోరుతూ జలమండలి జనరల్ మేనేజింగ్ డైరెక్టర్ కు 24జులై 2024 (సోమవారం ), నేడు సాయంత్రం 4.00గంటలకు అందజేయాలని మల్కాజ్గిరి నియోజకవర్గ శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటన ద్వారా కోరారు. విజ్ఞాపనపత్రాలు అందజేయవలసిన కార్య స్థలం :జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం, ఖైరతాబాద్ నాడు ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి బి. ఆర్. ఎస్. పార్టీ శ్రేణులు, కాలనీ, భస్తిల, సంక్షేమ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### టిఎన్‌జిఓ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష-ప్రధాన కార్యదర్శిని సత్కరించిన సిద్ధిపేట్ జిల్లా యూనియన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో నాంపల్లిలోని కేంద్ర సంఘం కార్యాలయానికి సిద్ధిపేట్ జిల్లా యూనియన్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్,జిల్లా కార్యదర్శి కె. విక్రమ్‌రెడ్డి,నేతలు గైని గంగారామ్,అశ్వాక్ అహ్మద్,బి. వెంకటేశ్వర్లు,ఎం. శశిధర్,బండారి పవన్‌కుమార్ ,కృష్ణ,పి. సత్యం,రాంమోహన్,డి. శ్రీనివాస్‌లు విచ్చేసి,ప్రత్యేకంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్‌ను,నూతనంగా ఏన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేనీనికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం యూనియన్ కోశాధికారి రామినేని శ్రీనివాస్‌రావు,ఉపాధ్యక్షురాలు ఎస్.ఉమాదేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టిజిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణాయాదవ్‌కు జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన ఆత్మీయులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణాయాదవ్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి .ఐ. ప్రిన్సిపాల్ పి. జ్యోతిరాణి, శిక్షణ అధికారులు మల్లేష్, స్వప్న,శ్రీనివాస్‌రావు,శ్రీనివాస్,అజయ్,జాకీర్,సత్యనారాయణ,సుధాకర్‌రెడ్డి, అడ్మిటెడ్ ఆఫీసర్ చంద్రశేఖర్,ఘనీ,బాష,సందీప్ తదితరులు,ఐ.టి.ఐ. ఉద్యోగులు,సిబ్బందిలు ప్రత్యేకంగా ఎం.బి. కృష్ణాయాదవ్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి కేక్‌కట్‌చేసి,ఆయనకు జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధికి ఆమడ దూరం...

# సమస్యలతో సతమతం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కాలనీ ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా మౌళిక సదుపాయలు లేవు. ప్రజా సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరిస్తాం, కాలనీలకు మౌళిక సదుపాయలు కల్పిస్తాం ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయం అంటు అధికారులు, ప్రజా ప్రతినిదులు నిత్యం ప్రకటనలు చేస్తుంటారు అలాంటి ప్రకటనలు ప్రకటనలు గానే మిగులుతున్నాయి కానీ కాలనీలలో సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయి. ప్రజలకు కావాల్సిన కనీస మౌళిక సదుపాయలు కల్పిండంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. పేరుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నా కూడా కనీస మౌళిక సదుపాయలు అయిన రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు కూడా నోచుకోకుండా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉంది శ్రీ పాపిరెడ్డి కాలనీ. జిహెచ్‌ఎమ్‌సి ఈస్ట్ జోన్ హయత్‌నగర్ సర్కిల్ పరిధి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పాపిరెడ్డి కాలనీ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్నా కూడా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. కాలనీకి కావాల్సిన మౌళిక సదుపాయాలు అయిన రోడ్లు, డ్రైనేజీల కోసం అధికారులు, ప్రజా ప్రతినిదులు చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీ వాసులు వాపోతున్నారు. తమ క కాలనీ పక్కనే ఉన్న ఇంజాపూర్ గ్రామ పంచాయితీలోని కాలనీకి అన్ని రకాల మౌళిక సదుపాయులు ఉండగా తాము మాత్రం సదుపాయలు లేక నరకం అనుభవిస్తున్నామన్నారు. కాలనీలో రోడ్లు లేక కాలనీ వీధులు వరద నీటితో నిండి పోయి చెరువులను తపలిస్తున్నాయని, డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోయారు. వర్షం పడితే కాలనీ వీధుల్లో నడవ లేని పరిస్తితి ఉందన్నారు. నగర శివారు ప్రాంతం కావడం దొంగల భయం తీవ్రంగా ఉండడంతో భయం భయంగా ఉంటు నిద్ర లేని రాత్రులు గడపాల్సిన దుస్తితి ఉందన్నారు కాలనీ వాసులు. కాలనీలో వరద నీరు నిల్వ ఉండి ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని తద్వారా తాము రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎమ్‌సికి టాక్సులు కడుతున్నా కూడా తమకు మౌళిక సదుపాయలు కల్పించకపోవడం పట్ల కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతు అధికారులు, ప్రజా ప్రతినిదులకు పలు మార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటి వరకు మా కాలనీని కరుణించడం లేదని కాలనీ వాసులు ఆదివారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివ రాలు వెల్లడిస్తు కాలనీలో నెలకొన్న సమస్యలను మీడియా దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో వరద నీటితో నిండి చెరువులా మారిన వీధిలో అధికారుల తీరుపట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాదికారులు, ప్రజా ప్రతినిధులు కల్పించుకొని తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని, కాలనీకి కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. కాలనీ సమస్యలపై చర్చించడం కోసం ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ పాపిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తెరటిపల్లి శ్రీశైలం, కోశాధికారి సోమయ్య, జె. బాలునాయక్, ఆలయ కమిటి చైర్మన్ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు వి.వి రావు, ఉదయశ్రీ, హైమావతి, సాంబయ్య, వెంకటేశ్వర్‌రావు, దేవదాసు, బ్రహ్మాచారి, శ్రీకాంత్, ఆలయ కోశాధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల విజయడైరీ పాలశీతలీకరణ కేంద్రానికి మహర్దశ

▶▶ కొల్కులపల్లి పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు బొజ్జ సాయిరెడ్డి నూతన చైర్మన్‌గా ఎన్నిక ▶▶ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.కె.ఆర్, జడ్‌పిటిసి జి.పి.ఆర్, కాంగ్రెస్ నేత ఎస్.కె.ఆర్‌లతో కలిసి మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కసిరెడ్డిలను సత్కరించిన నూతన చైర్మన్ సాయిరెడ్డి ▶▶ విజయడైరీ మెయింటనెన్స్‌కు రావాల్సిన రూ.36లక్షల బకాయి నిధుల విడుదలకై మంత్రికి వినతి ▶▶ సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి నిధుల విడుదలకు విజయడైరీ ఎం.డి చిట్టెం లక్ష్మిరెడ్డితో మాట్లాడినట్లు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 23): మాడ్గుల విజయడైరీ పాలశీతలీకరణ కేంద్రానికి మహర్ధశ చేకూరనుంది. గత 8సంవత్సరాలుగా విజయడైరీ చైర్మన్‌గా వున్న జెల్ల యాదయ్యగౌడ్ గత వారం రోజుల కిందట రాజీనామా సమర్పించడంతో కొల్కులపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులైన బొజ్జ సాయిరెడ్డిని నూతన చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధని శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం విజయడైరీ నూతన చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తనకు విజయడైరీ చైర్మన్‌గా అవకాశం దక్కేందుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డిని సాయిరెడ్డి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు తనతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డితో కలిసి మాడ్గుల విజయడైరీ నూతన చైర్మన్ పాలశీతలీకరణ కేంద్రం అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని, విజయడైరీ మెయింటనెన్స్‌కు రావాల్సిన 36లక్షల బకాయి నిధులను వెంటనే విడుదల చేసేలా చూడాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి వెంటనే విజయడైరీ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టెం లక్ష్మిరెడ్డికి బకాయి నిధుల విడుదలపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన వారిలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## ఆలయాల ఈవోలను బదిలీ చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని పరమేశ్వర్ రెడ్డి కలిసి ఈవోల పని తీరు, బదిలీల గురించి వివరించారు. నియోజకవర్గంలోని ఆలయాలలో ఈవోలు ఏళ్ల తరబడి కొనసాగుతున్నట్టుగా మంత్రి దృాఎష్టికి తీసుకెళ్లారు. పరమేశ్వర్ రెడ్డి వినతిపై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారు. వెంటనే ఈవోల బదిలీకి రంగం సిద్ధం చేయాలని సంబంధిత విభాగం అధికారులకు ఆమె ఆదేశించారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,నాయకులు ,భూపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థులు సమ్మేళనం

### –33ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 23) ః చేవెళ్ల మండలం ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో కలిసి చదువుకున్న విద్యార్థులు 33సంవత్సరాల తర్వాత ఆదివారం న్యాలట గ్రామ శివారులోని ఓ ఫాంహౌస్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాడు చేసిన తీపి, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యార్థి కందికొండ వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ....చేవెళ్ల మండలం ఆలూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 33సంవత్సరాల క్రితం తాము 10వ తరగతి చదివామని అప్పటి మధురస్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకుని ఆనందిస్తున్నామని, ఈ అపూర్వ కలయిక మరపురానిదని, ఇప్పటినుంచి మనం రంగాల్లో ఉన్న ప్రతి రోజు ఫోన్, వాట్సాఫ్ గ్రూప్‌లో మాట్లాడుకుందమని, మనలో ఎవరికి ఏ సమస్య వచ్చిన అందరం ఒక్కటై పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందికొండ వెంకటేశ్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, టి.రాధ, టి.విజయలక్ష్మి, మరో 50మంది పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

★ రైస్ మిల్లర్స్ గుమస్త అసోసియేషన్ అద్యక్షులు సిద్దన్నగారి శ్రీకాంత్ రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 23) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని రైస్ మిల్లర్స్ గుమస్త అసోసియేషన్ అద్యక్షులు సిద్దన్నగారి శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు తప్పా.. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ అర్హులేనని తెలిపారు. ఏడాదికి రూ.22 చెల్లిస్తే చాలు అని అన్నారు. 18 నుండి 55 వయస్సు లోపు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులేనన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్‌లో ఇవ్వాలి. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000 ఇన్సూరెన్స్, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 2లక్షలు వస్తాయన్నారు. ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొరికి వివాహ నజరానాగా రూ. 30,000 ఇస్తుందన్నారు. ప్రసవకానుకగా రెండు ప్రసవాలకు రూ. 30వేలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఒక సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగులుగా ఉంటే రూ. 2.50లక్షలు , పూర్తిగా వికలాంగులుగా మారితే రూ. 5లక్షలు పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి రూ.110 చెల్లిస్తే, 5సంవత్సరాల వరకు చెల్లించనక్కర్లేదు. కావున అర్హులైన ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిరుపేదల ఇళ్ళ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 23) : మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని నిరుపేదల పూర్తి ఇండ్ల నిర్మాణం, అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వార నిరుపేద కుటుంబాల ఇళ్ళ నిర్మాణాలకు సహకారం అందజేయడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన అశ్వ బాల్రాజ్, నరసింహ ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, స్థానిక జడ్పిటిసి వెంకటేష్ , తన ట్రస్ట్ ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది. అశ్వ బాల్రాజ్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్, దశరథం, వెంకటేష్ యాదవ్, ఈశ్వర్, యాదయ్య విఠల్, నరసింహ, మల్లేష్, శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 'ఆనాటి ఆస్నేహమానంద గీతం...ఆ జ్ఞాపకాలెంతో మధురాతి మధురం'

● పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న మిత్రులు ● ఘనంగా నలందా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● చైర్మన్ మంతెన శ్రీనివాస రాజాకు ఘన సన్మానం ● హాజరైన సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఆనాటి ఆస్నేహమానంద గీతం....ఆ జ్ఞాపకాలెంతో మధురాతి మధురం అంటూ స్నేహితులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మూడు దశాబ్ధాల క్రితం నాటి మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. వివరాలలోకి వెళితే...జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని వెంగళరావునగర్‌లో ఉన్న నలంద విద్యాసంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం నగరంలోని ఓ రిసార్ట్‌లో కలిసి ఆనందం పంచుకున్నారు. ముప్పై సంవత్సరాల క్రితం కలిసి చదివిన వీరంతా ప్రస్తుతం దేశ, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు వ్యాపార సంస్థల్లో బిజీగా ఉంటూ కూడా తమ ఆనాటి మిత్రులను కలవడానికి ఎంతో ఉత్సాహంగా ఆదివారం ఒకచోటికి చేరారు. వీరిలో సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాత మిత్రులను కలుసుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇదేవిధంగా తరచూ పూర్వ విద్యార్థులంతా కలుసుకోవడం వల్ల జీవితంలో కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తుందన్నారు. కాగా పాత జ్ఞాపకాలను పునరుజ్జీవింపజేస్తూ అందరినీ ఒక వేదిక మీదికి తీసుకురావడానికి సహకరించిన నలందా విద్యాసంస్థల ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజాను ఈ సందర్భంగా వారు ఘనంగా సన్మానించారు. అనంతరం ఛైర్మన్ శ్రీనివాస రాజా మాట్లాడుతూ జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణమని, జీవితంలో ఎవరు ఎంత బిజీగా ఉన్నా కనీసం సంవత్సరానికి ఒకసారైనా తమ పాత స్నేహితులను కలవడానికి ఇలా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తరచూ ఒకరినొకరు పలకరించుకుంటా ఆనందం పంచుకోవాలని, తద్వారా మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు. సుమారు 94 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకల్లో నలంద విద్యాసంస్థల డైరెక్టర్ మంతెన సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ' నా చూపు దేశం వైపు' ఆచార్య మసన చెన్నప్ప కవిత్వం ఆవిష్కరణ

## 'నా చూపూ దేశం వైపే': జొన్నవిత్తుల



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 'ప్రమీలా శక్తిపీఠం। ఆధ్వర్యంలో 'ఆర్షకవి' ఆచార్య మసన చెన్నప్ప రచించిన 'నా చూపు దేశం వైపు' కవిత్వ ఆవిష్కరణసభ జరిగింది.ఈ కవి తీసుకువచ్చిన 'ఈశ్వర స్తుతి ధ్యానమంత్రం' అనే చిరుపుస్తకాన్ని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ,కవివరేణ్యులు ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి( జాతీయ సాహిత్యపరిషత్ అధ్యక్షులు )సభకు అధ్యక్షత వహించారు.బైసదేవదాసు( నేటినిజం సంపాదకులు )అతిథులుగా హాజరయ్యారు. సినీకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.తన చూపు కూడా దే శం వైపే నని జొన్నవిత్తుల పేర్కొనడం విశేషం.'జ్ఞాని,సంస్కారి,సూరి,సంస్కృతి ప్రచారి మసన చెన్నప్ప గొప్ప' అని జొన్నవిత్తుల కీర్తించారు. స్ఫూర్తిపొందే కవిత్వాన్ని ఈ కవి రాసారని అభినందించారు.ఈ కవిత్వం సమాజానికి వరం అని అన్నారు.పలు కవితలను చదివి కవి ఆలోచనలను ప్రేక్షకులకు వివరించారు.గూడూరు మహేందర్‌రెడ్డి (వీహెచ్‌పీ ప్రాంతసహ సంపర్క్ ప్రముఖ్)-గూడూరునిర్మల దంపతులకు ఈ పుస్తకాన్ని కవి అంకితమిచ్చారు. ఇది చింతన పెంచే కవిత్వమని ఆచార్య మసన చెన్నప్ప పేర్కొన్నారు.40సంవత్సరాల బోధనానుభవం, 52గ్రంథాలను రచించిన కవి ,ఓయూ తెలుగుశాఖ అధ్యక్షులుగా వ్యవహరించారు.మహర్షిదయానంద సరస్వతి చూపిన మార్గంలో ఉన్నారు ఈ కవి.తెలుగునాట ఆర్యసమాజ స్థాపకులు గోపదేవుని శిష్యునిగా వీరు కీర్తిఘడించారు.దేశభక్తి ,దైవ భక్తి గల కవిగా ప్రొ.కసిరెడ్డి అభినందించారు. శివానందస్వామి 300కుపైగా పుస్తకాలను రచించిన మన సంస్కృతి సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుని ఆశ్రమంలో ఈపుస్తకావిష్కరణ జరగడం విశేషమని ఆయన అన్నారు.మన శక్తులన్నింటికి ఆధ్యాత్మిక శ క్తితోడుగా ఉండాలని కసిరెడ్డి పేర్కొన్నారు.దేశభక్తిని రగించే కవిత్వాన్ని చెన్నప్ప వెలువరించారని గూడూరు మహేందర్‌రెడ్డి అభినందించారు. శివానందాశ్రమంలో జరిగిన ఈ సభలో శంకరనారాయణ, వామరాజు సత్యమూర్తి, సీహెచ్ లక్ష్మీనారాయణ, డా.వెంకటేశ్వర రాజు,డా.కస్తూరి లక్ష్మీనారాయణ,పబ్బోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ కవయిత్రి రావూరి వనజకు 'ప్రమీలా శక్తిపీఠం విశిష్ట సాహిత్యపురస్కారం 2023' ప్రదానం చేసారు.రూ.వనజకు 10వేల నగదు పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు.

# మరకత శ్రీ లక్ష్మి గణపతికి 32ఔషదికృత ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్, వెంకటావురం డివిజన్ కానాజిగూడ లో గల మరకత శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి ఆలయంలో 25, జులై 2024, మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి, వ్యవస్థాపకులు డా. మోత్కుర్ సత్యనారాయణ శాస్త్రి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వామివారికి 32ఔషధిక్రుత ద్రవ్యంలతో విశేష అభిషేకం మొదకములు, తామారా, మల్లెపూలతో అస్థ విధ ద్రావ్యాలతో, లక్ష్మి గణపతి, మూలమంత్ర హావనం, మహాలక్ష్మి హోమం నిర్వహించబడటాయాన్ని తెలుపౌటకు సంతోషిస్తున్నామన్నారు. హోమాలు చెయ్యడం ద్వారా సకల దోషాలు నశించి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఉద్యోగ, వ్యాపార అభివృాఎద్ధి చేకూరుతుందని ఆయన వివరించారు. ఆల్యాన్ని మరింత అభివృాఎద్ధి చేసేందుకు అన్ని మార్గాల ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయాన్నారు. భుదాన, అన్నదానం కార్యక్రమంలో పాల్గొనే భక్తులు, ఆలయ కార్యాలయంలో సప్రదించాలని తెలిపారు.

# భూపేష్ గుప్తా నగర్‌లో ఎలక్ట్రికల్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : కార్మికుల సమస్య లే అజండా గా కార్మికా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భూపేష్ గుప్తా నగర్ లోఎలక్ట్రికల్ కార్మికుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షులు సాల్వా చారి మాట్లాడుతూ సమాజంలో కార్మికుల హక్కుల గురించి ప్రతినిత్యం పోరాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ కార్మిక సోదరులందరూ వృాఎత్తిలో క్రమశిక్షణతో ముందుకు కొనసాగాలని సూచించారు. కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో దేవరకొండ అధ్యక్షులు పాష , రాష్ట్ర ఎలక్ట్రికల్ విభాగం అధ్యక్షులు రఘు , ప్రధాన కార్యదర్శి విఠల్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైనం నిరంజన్ , ఉపాధ్యక్షులు వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి యాదగిరి , వర్కింగ్ ప్రెసిడెంట్ కాశీ నాయుడు ,మరియు రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ , నారగోని యాదయ్య ,శ్రీనివాస్ ,ఓఎల్ఈడి ప్రదినిధులు తదితరులు పాల్గొన్నారు .

# భరతమాత ముద్దుబిడ్డ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

## ఘనంగా నివాళులర్పించిన భాజాపా నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఏక్ దేశ్‌మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్...నహీ చెలేంగే, నహీ చెలేంగే అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భ రతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని పలువురు వక్తలు కొనియాడారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ పేరుతో వెంగళరావునగర్ డివిజన్ జీటీఎస్ కాలనీ సర్కిల్ వద్ద ఆదివారం బీజేపీ నేతలు, అభిమానులు కార్యక్రమం ఏర్పాటు చేశారు. బీజేపీ డివిజన్ అధ్యక్షులు నందికాశి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ త్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నేతలు అట్లూరి రామకృష్ణ, రవీందర్, అల్లం ఈశ్వర్, మురళి, మహేందర్ రాయ్, నవీన్ కుమార్, రాఘవేంద్ర, లక్ష్మీకాంత్, షేక్ షానవాజ్, మురళీకృష్ణ, శివకుమార్, ఇనాయత్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా యూసఫ్ గూడ డివిజన్ ఎల్ఎన్ నగర్లో నిర్వహించిన కార్యక్రమం లో బూత్ ప్రెసిడెంట్ సతీష్, నగర కార్యదర్శి ప్రేమ్కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కాట్రాజ్, రాజశేఖర్ చంద్రశేఖర్, భరత్, ఓంకార్ పాల్గొన్నారు. **జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్**



ఆల్వాల్, ఆల్వాల్ సర్కిల్, వెంకటావురం డివిజన్, ఇందిరానగర్ మూడుగుల్ల దేవాలయం 2, వ వార్షికోత్సమ్ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ స్థానిక బి. ఆర్. ఎస్. నాయకులతో కలసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారి వెంట భిక్షపతి, తిరుపతి, ప్రభాకర్, జనార్ధన్, లు ఉన్నారు.

# గురువు అపర్ణకు 'స్వర్ణనంది' పురస్కారం



2024సంవత్సరానికి బెస్ట్‌సర్వీస్‌కు గాను స్వర్ణనంది అవార్డును శ్రీమాతా సద్గురు మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షులు సంగీత నృత్యగురువు, ఆధ్యాత్మిక వేత్త అపర్ణకు ప్రదానం చేసారు.ఘనంగా సత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అమృత శ్రీవర్షిణి సాంస్కృతిక సేవాసంస్థ ,పరస పరిమళఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బెస్ట్ సర్వీస్ అవార్డు స్వర్ణనంది అవార్డును త్యాగరాయగానసభలో గురువు అపర్ణకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.తనకు ఈ పురస్కారం రావడం పట్ల అపర్ణ హర్షం వ్యక్తం చేసారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# మాన్సూన్ ప్రత్యేక సూత్రా వస్త్ర ప్రదర్శన



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దక్షిణ భారత దేశం లోని అత్యంత ప్రముఖ నగరాలలో ఒకటైన హైదరాబాద్ నగరంలో సూత్రా ఎగ్జిబిషన్ వారు వర్షా కాలపు ప్రత్యేక వస్త్ర ప్రదర్శనను మూడు రోజులపాటు ఏర్పాటు చేస్తున్నట్టు సూత్ర ఎగ్జిబిషన్ అధినేత ఉమేష్ తెలిపారు. సూత్రా ఎల్లప్పుడూ సంస్కృతి సంప్రదాయతలు, ఆధునిక ఫ్యాషన్లు రాయల్ సొగసులను ప్రతిబింబించు వస్త్ర సముదాయాలు ప్రదర్శిస్తుందన్నారు. ఈ ప్రదర్శనలో ఈసారి భారతీయ ఫ్యాషన్ జీవన సరళికి ప్రాదాన్యత ఇస్తున్నదన్నారు. ఈ సూత్రా ఎగ్జిగిషన్ జూన్ 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు హోటల్ తాజ్ కృష్ణ, హైదరాబాద్ నందు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో నిపుణులైన కళాకారులు ప్రత్యేక డిజైనర్లు తమ వస్త్ర కళా నైపుణ్యత నిండిన ఉత్పత్తులు అన్నింటిని ఒకే వేదిక పైన సందర్శకులకు అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రముఖ జ్యుయలర్స్, ఫ్యాషన్ డిజైనర్లు, కళాకారులు వారు సృష్టించిన ఉత్పత్తులను సందర్శకుల ముంగిటకు తీసుకు వచ్చి అందించటం సూత్రా ప్రధాన లక్ష్యం అని చెప్పారు. భారత దేశం నలుమూలల నుండి 85 మందికి పైగా డిజైనర్లు తమ ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ నందు ప్రదర్శిస్తున్నారనీ, ఈ ప్రదర్శనలో పురుషులు, మహిళలు పిల్లలకు కావలసిన డిజైనర్స్ దుస్తులు విస్తృత శ్రేణిలో లభిస్తాయన్నారు. అంతేకాక బెస్పోక్ ఆభరణాలు, హస్తకళాత్మకంగా రూపొందించిన బూట్లు, డిజైనర్ క్లచ్ లు, అందమైన హెయిర్ ఉపకరణాలు మరియు గృహోపకరణ సామగ్రి ఉంటాయనీ, సూత్రా ఎగ్జిబిషన్ వినియోగించుకోవలసినదిగా నిర్వాహకులు సూచించారు.





కాప్రా, మేజర్ న్యూస్ : కుషాయిగూడ కుమ్మర సంఘం సభ్యులు ఆదివారం మల్కాజ్గిరిఎంపీ ఈటెల రాజేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య , ప్రధాన కార్యదర్శి టి నాదం, వైస్ ప్రెసిడెంట్. జనార్ధన్, శ్రీనివాస్ రమేష్ ఎన్ ప్రసాద్, శివప్రసాద్ లక్ష్మీప్రసాద్ సాయి కిరణ్ సాయికుమార్ ,కార్తీక్ సురేందర్ , మధు జై వర్ధన్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయంలో కులం పేరుతో దూషించిన అధికారి ఎం పద్మావతిని అరెస్టు చేయాలి

### ★జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయంలో దళిత అధికారిని కులం పేరుతో దూషించిన డిప్యూటీ సెక్రటరీ ఎం పద్మావతిని వెంటనే అరెస్టు చేయాలని జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సభ్యులు బత్తుల రాంపప్రసాద్ ,ఎల్లేష్ మాదిగ లు మాట్లాడారు. మహనీయుడు అంబేద్కర్ పేరుతో ఉన్న సచివాలయంలోనే దళిత అధికారికి అవమానం జరిగిందని ఆవేదన చెందారు. ఆర్థిక శాఖ విభాగంలో జాయింట్ సెక్రటరీ హోదాలో ఉన్న దళిత మహిళ అధికారిని ని శాఖపరమైన చర్చలు జరిపే వాట్సాప్ గ్రూపులో డిప్యూటీ సెక్రటరీ హోదాలో ఉన్న ఎం పద్మావతి కులం పేరుతో దూషించడం హేయమైన చర్యగా వర్ణించారు. ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె రామకృష్ణారావు నిర్లక్ష్య ధోరణితో ఈ సమస్య తారాస్థాయికి చేరిందని అన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నిష్ఫలమైందని ఆవేదన చెందారు. సచి వాలయంలోని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సహ కారంతో రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ మరియు స్థానిక సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో దూషించిన అధికారినిపై ఫిర్యాదు చేశామన్నారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన అధికారులు, సెక్షన్ 504, ఐపిసి 3 (1), ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టం- 2016 క్రింద మే నెల 4న కేసు నమోదు చేశారన్నారు. కానీ ఏసీపి ఉద్దేశపూర్వక నిర్లక్ష్య కారణంగా బాధిత అధికారికి న్యాయం కరువైందని చెప్పారు. కనుక ఈ ఘటనపై పోలీస్ ఉన్నతా,దికారులు స్పందించి దూషించిన అధికారిని ఎం పద్మావతిని అరెస్టు చేసి బాధిత అధికారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారికి న్యాయం చేయాలంటూ పోస్టర్లను ప్రదర్శించారు.

## హిమాయత్ నగర్‌లో ఘనంగా బలిదాన్ దివస్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భరతమాత వడిలో జన్మించిన గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని డివిజన్ అధ్యక్షులు కే నర్సింగ్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్లో ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనసంఘ ను స్థాపించడమే కాకుండా కాశ్మీర్ కు చెందిన 370 ఆర్టికల్ రద్దు కోసం తన తుది శ్వాస వరకు పోరాడాడని గుర్తు చేశారు. కొద్ది కాలమే బ్రతికిన ముఖర్జీ.. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రసాద్, నవీన్, శ్రీధర్ ,నరహరి, మాధవి, మనీలా, శాంతి, సుధాకర్, వెంకటేష్ ,రామస్వామి, నర్సింగ్ గౌడ్ ,గోపి ,శేఖర్ యాదవ్, నాగరాజు యాదవ్, రాజు గౌడ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి హైస్కూల్ స్థాయినుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి : వై.బాల్ శౌ రెడ్డి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థి చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవల్సిన అవసరం ఎంతో ఉందని హైదరాబాద్ అర్చిడియోసిస్ వికార జనరల్ వై. బాల్ శౌ రెడ్డి అన్నారు. శనివారం అబిడ్స్ చిరాగ్‌అలీ లైన్‌లోగల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ఇన్విస్టేచర్ సెరమనీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బాల్ శౌ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రేవరెండ్ బ్రదర్ షాజహాన్ ఆంటోని,ప్రాథమిక పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ బ్రదర్ జకాబ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాల్ శౌ రెడ్డి మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థులు చదువులో తమ ప్రతిభను కనబర్చి,నేడు దేశ,విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలిచి,నగరం,దేశ ప్రతిష్టను పెంచడం ఎంతో అభినందనీయమన్నారు. ఇక్కడి పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు నాణ్యత కూడిన విద్యతోపాటు విద్యార్థుల్లో నాయకవత్వ లక్షణాలనుకూడ నేర్పించడంలో ఇక్కడి టీచర్లు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎస్..పి.ఎల్., బాయ్స్, అండ్ గర్ల్స్, ఎన్.సి.సి. క్లబ్ సెక్రెటరి, క్లాస్ లీడర్స్,హౌజ్ లీడర్లు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ లీడర్లుగా పలువురు విద్యార్థులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏన్.సి.సి. అధికారి బ్రిజ్‌మోహన్, ఫిజికల్ డైరెక్టర్ అజిత్ కుమార్,ఉపాధ్యాయులు సంపత్ కుమార్, రమేష్, శ్రీనివాస్,బాల్‌రెడ్డి,శ్రీధర్, పుణ్యవతి,దీప్తి జైస్వాల్ తోపాటు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా దొడ్ల రామిరెడ్డి ఏకగ్రీవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా దొడ్ల రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో డివిజన్ పరిధిలోని స్థానిక రెడ్డి సోదరులు ఏకగ్రీవంగా అదే ప్రాంతానికి చెందిన దొడ్ల రామ్ రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎవరికి ఏ సమస్య తలెత్తినా తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా సంక్షేమ సంఘంలో సభ్యులందరికీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎల్లవేళలా సహకరిస్తానని అన్నారు. సంఘం సభ్యుల సహకాంతో అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని హామీ ఇచ్చారు. అనంతరం పాపి రెడ్డి నగర్ కన్టెస్టెండ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ప్రతి కాలనీకి, అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ : గాలి బాలాజీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంతడ్డి రైతు పక్షపాతి అని, తెలంగాణ రాష్ట్ర రైతు సోదరులకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని టిపిసిసి కార్యదర్శి, పిసిసి కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏక కాలంలో రైతులకు 2 లక్షల రుణ మాఫీపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రి వర్గానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబులకు టిపిసిసి కార్యదర్శి, పిసిసి కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో రైతుల పక్షపతి కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు. రైతు ఆనందంగా ఉంటే దేశం సౌభాగ్యంతో ఉంటుందని రుణ మాఫితో లక్షలమంది రైతులు లాభ పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్, రామారావు, పొడుగు అప్పారావు, ఫణింద్ర, పి అర్ నాయుడు, రాజేష్ గౌడ్, సాయి, వెంకటేశ్వ ర్రావు, సంధ్య రాణి, లక్ష్మి అరవింద, శోభా, లత, రేణుక, శారదా తదితరులు పాల్గున్నారు.

## ఫలక్‌నుమా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అంబరాన్ని తాకిన యోగా దినోత్సవ వేడుకల సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫలక్‌నుమాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో యోగా దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. ఈ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. వసంతకుమారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్స్, 1,2,3,ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. జె. గంగాధర్,డా. ఆగిరి డేవిడ్,శశికళ నేతృత్వం వహించగా,డేవిడ్ ఆధ్వర్యంలో కాలేజీ స్టాఫ్ మెంటర్స్,యోగాసనాలు వేశారు. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా. ఇర్ఫానుల్లాఖాన్ మాట్లాడుతూ మనం నిత్యం ఆరోగ్యంగా, ఆనందంగా,సంయమనంతో ఉండాలంటే యోగా చేయడం చాలా అవసరమన్నారు. కాలేజీ అకాడమిక్ కో–ఆర్డినేటర్ డా. ప్రభు సహాయ్ ప్రసంగిస్తూ మనం నిత్యం జీవితంలో చేసే అనేక కార్యాలు ఏదో ఒక ఆసనంతో కూడుకుని ఉంటుందని అందరికి అనువైన సరళమైన ఆసనం నడకనే అని ఆయన కొనియాడారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు తోట సత్యనారాయణ,అనిల్, ఇబ్రహీం,ఖాతిజా, అనిల్,నుస్రత్, సుమ్మయ్య,ఆసియా, అస్రా గెస్ట్ ఫ్యాకల్టీ, విజయ్‌కుమార్ ఎగ్జామ్ అబ్జర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీసీఈ భవనంలో ముదిరాజుల భవిష్యత్ కార్యాచరణ సమావేశం

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : హనుమాన్ టెక్డిలోని బిసిసిఈ భవనలో ఆదివారం ముదిరాజ్ ల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ముదిరాజుల సామాజిక న్యాయం – హక్కుల కోసం దిశ – దశ అనే అంశం పైన సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ముదిరాజులకు ఇచ్చిన హామీలు, డిమాండ్ల పైన చర్చించారు. వాటిని వెంటనే అమలు చేసే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలనీ విజ్ఞప్తి చేశారు. ముదిరాజులను బీసీ – డి నుండి బీసీ –ఎ లోకి మార్చే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చెయ్యాలనీ తీర్మానించారు. గత ప్రభుత్వం ముదిరాజులకు కోకాపేటలో కేటాయించిన ముదిరాజ్ కుల భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలనీ, తెలంగాణ కాంగ్రెస్ పాలనలో ముదిరాజులకు 8 నామినేటెడ్ చైర్మన్ పదవులను కేటాయించాలనీ కోరారు. తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మొర రవికాంత్ ముదిరాజ్, అనిల్ కుమార్ ముదిరాజ్, శ్రీహరి ముదిరాజ్, నరసింహులు ముదిరాజ్, శివ ముదిరాజ్ , ఉదయ్ ముదిరాజ్, బ్రహ్మ ముదిరాజ్, సాయి కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు మహిళకు ఆర్థిక సాయం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్ట హనుమంతురావు ఆధ్వర్యంలో రూ.1,30,000/- లు మున్నూరు కాపు కుల మహిళ సంధ్యకు ఆర్థిక సహాయం అందజేత రెండు కిడ్నీలు ఫెయిల్ అయి ఇబ్బంది పడుతు, ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్నందున మున్నూరు కాపు మహిళకు సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘము అండగా నిలిచింది. కాచిగూడ మున్నూరు కాపు మహాసభ తరపు నుంచి 30 వేలు, తోట రఘునథ 50 వేల రూ.లు, సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం నుంచి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంప చంద్రమోహన్, మణికొండ వెంకటేశ్వర రావు అధ్యక్షులు తెలంగాణ మున్నూరు కాపు మహాసభ తోట రఘునాథ్, మంగళారపు లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ మహాసభ, లవంగాల అనిల్, ఆకుల రామారావు, చర్యల శ్రీనివాస్, జర్నలిస్ట్ మున్నూరు చందు, రాచూరి లక్ష్మి, నీలి జ్యోతి, మదన్ మోహన్, కట్కూరి శ్రీకాంత్, శామీర్ పేట్ కృష్ణ, హరికృష్ణ, నువ్వుల ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో కూకట్పల్లి మంజు హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం పూజిత ఎన్వేవ్, రాజీవ్ గాంధీ నగర్ లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదావు 200 మందికి పైగా బిపి షుగర్ ఐసిజి, బిఎంఐ, గైనకాలజీ పరీక్షలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంజు హాస్పిటల్ ఫిజీషియన్ డాక్టర్ సరిత, గైనకాలజిస్ట్ డాక్టర్ దీప్తి, శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం సభ్యులు రామవరవు సుధాకర్, శంకర్, కరుణాకర్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కృష్ణమోహన్, కులకర్ణి రామారావు, నాగరాజరావు, రమణి, కందాల జయశ్రీ, అచ్యుత కుమారి తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్‌లో అన్నపూర్ణ మెస్ వద్ద మహనీయుడికి డివిజన్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ వారి యొక్క ఆశయాలు సిద్ధాంతాలను పాటిస్తూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే (ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు మరియు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు) అని కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతి సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, సురేష్, సంపత్, సుధాకర్ గుప్తా, ఆర్.వి. రమణ, ఓములు, పాండు, రాజ్‌కుమార్ నేత, సుబ్బారావు, వంజూరు భాస్కర్ సినిమా రాజు, పద్మారావు, భాస్కర్ గంగపుత్ర, విశ్వనాథ్ తదితర బీజవేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కె.యం. ప్రతాప్ జన్మదిన వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ జన్మదిన వేడుకలలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, పార్టీ కార్యకర్తలు, కార్మికులు, దళిత సంఘం నాయకులు, అభిమానులు ప్రతాప్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేసే నాయకుడు కె.యం. ప్రతాప్ అని పార్టీ శ్రేణులు కొనియాడారు. ఆయన మునుముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లా బక్ష, మహమ్మద్ ఖాజా మియా, షేక్ బాబు మియా, బిజిలి కృష్ణ, మొహమ్మద్ జలీల్, వెంకట రమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, షేక్ గౌస్, బుచ్చిరెడ్డి, లింగం, మౌలానా, దళిత సంఘం నాయకులు భూమయ్య, బీస్పల్లి రాజు, వహీద్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు నీరుడు లావణ్య దుర్గారాజ్ ముదిరాజ్, ప్రభావతి, లక్ష్మి నరసింహ కురుమ, పద్మ, లక్ష్మి, కార్మిక నాయకులు శాంతారావ్, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున్, భాషా, తాతాజీ, ప్రసాద్, రాజశేఖర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిసి మోర్చ మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా వై మహేందర్ యాదవ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ బిసి మోర్చ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులుగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన వై మహేందర్‌యాదవ్ నియమితులయ్యారు. ఈనియామక పత్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రంరెడ్డి పార్టీ కార్యలయంలో శనివారం జిల్లా బీసీ మోర్చ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన వై మహేందర్‌యాదవ్‌కు అందజేశారు. జిల్లా నాయకులు, జవహర్‌నగర్ పార్టీ నాయకులు మహేందర్‌యాదవ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువ కప్పి అభినందించారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ...బీజేపీ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తనమీద నమ్మకం ఉంచి ఈబాధ్యత అప్పగించిన, పదవి వచ్చేల సహకరించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ , జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మన్, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, జిల్లా అధ్యక్షులు పటోల్ల విక్రంరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రౌడీషీటర్ హత్య కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేసిన ఆసిఫ్‌నగర్- టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్నేహితులమధ్య నెలకున్న ఘర్షణలో ఓ రౌడీషీటర్‌ను హత్య చేసిన సంఘటనలో,స్థానిక పోలీసులు,టాస్కపోర్స్ పోలీసులుకల్సి,ఈ కేసును ఛేధించి, నలుగురు నిందితులను అరెస్టుచేసి, రిమాండ్‌కు పంపినట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయన విలేకరులకు వెల్లడించారు. ఈనెల 19వ తేదిన రాత్రి నోబుల్ థియేటర్ ప్రాంతంలో కార్వాన్ మల్లైమేట్‌కు చెందిన మహ్మద్ ఓమర్ బిన్ హుస్సేన్ (29),జీర్రా నమ్మక్ ఖార్ఖానాకు చెందిన మహ్మద్ ఖాజా (32),మురాద్‌నగర్‌లోని ఛోటిమజీద్ ప్రాంతానికి చెందిన షేఖ్ ఫెరోజ్ (30),ఆగాపురాలోని యూసుఫెన్ దర్గా ప్రాంతానికి చెందిన సయ్యద్ గౌస్ (32)తోపాటు మృతుడు హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గానున్న ఆగాపురాకు చెందిన షేక్ అలీ అలియాస్ అలీమ్ (32)లుకల్సి కత్తులతో దాడిచేసి హత్యచేసి,పరారయ్యారన్నారు. వీరంతా స్నేహితులే , వీరంతాకల్సి నాంపల్లి పబ్లిక్ గార్డెన్,నాంపల్లి రైల్వే స్టేషన్,ఆసిఫ్‌నగర్‌లోని చంద్రా వైన్స్,మల్లేపల్లి వైన్స్‌లవద్ద తరచుగా మద్యం సేవిస్తుంటారు. హతుడు షేక్ అలీమ్ రౌడీషీటర్ కావడంతో ఇతను సెల్‌పోన్లను,అమాయకులనుంచి డబ్బులను లాక్కోవడంలో సిద్ధహస్తుడని,తాగిన మైకంలో ఏవరిని పడితే,వారిని తిడుతూ, కొట్లాటలకు దిగేవాడని డి.సి.పి. తెలిపారు. తనతోపాటుకల్సి తిరుగుతున్న స్నేహితులపట్లకూడ బూతు మాటలతో ఇష్టంవచ్చిన రీతిలో దుర్భాషలాడేవాడని డి.సి.పి. తెలిపారు. ఏ-1కు హతుడు షేక్ అలీమీద కోపం పెంచుకుని, అతన్ని ఏలాగైనా చంపి వేసేందుకు తగిన పథకాన్ని రచించి, తన స్నేహితులైన ఏ-2,ఏ-3,ఏ-4ల సహకారం తీసుకుని ఆటోలో హతుడిని మాయ మాటలతో పిలిచి,నోబెల్ థియేటర్‌వద్ద కత్తులతో రౌడీషీటర్‌మీద దాడిచేసి,హత్య చేసి, నిందితులు పరారయ్యారని, నిందితులను పట్టుకోడానికి ఆసిఫ్‌నగర్ పోలీసులు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారం తీసుకుని నలుగురు నిందితులను అరెస్టు చేసి,ఏ-1వద్దనుంచి కత్తిని,ఏ-3నుంచి ప్యాసింగర్ ఆటోను, ఏ-1,ఏ-3,ఏ-4మీద గతంలో పలు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు ఉన్నాయని, వీరంతా తప్పించుకుని తిరుగుతున్నారని,సకాలంలో తమ పోలీసులు నిందితులను పట్టుకున్నందుకు,ఆసిఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జి. వేంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి,టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ. శరత్ చంద్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. సాధన రాశ్మి పెరుమల్,సౌత్ వెస్ట్ జోన్ అదనపు డి.సి.సి. సయ్యద్ ఆశ్వాఖ్, ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. బి. కిషన్‌కుమార్‌ల పర్యవేక్షణలో ఈ కేసును ఛేదించారు.

## ఉస్మానియాలో కొత్తగా పునరుద్ధరించిన ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహాకు కృతజ్ఞతలు



### డా. బి. నాగేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగా పునరుద్ధరించి నిర్మించిన ఎం.ఆర్.ఐ. ,ఓ.పి. మెడికల్,డైట్ కిచెన్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్య అతిథిగా విచ్చేసి,పునరుద్ధరించిన నిర్మాణ పనులను ప్రారంభించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఉస్మాని యా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ,రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్సీలు ఎం.ఎస్. ప్రభాకర్,మీర్జా రహమత్ బేగ్,సురభి వాణి దేవి, గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్,హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరి డా. క్రి స్టినా జడ్.చోంగ్తు,కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,చీఫ్ ఇంజనీర్ పి. దేవేందర్‌కుమార్, టి.జి.ఎం. ఎస్.ఐ.డి.సి. ఈ. ఈ. చలపతిరావు,ఎస్.ఈ. డి. సురేందర్‌రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శంకర్‌యాదవ్ తదితరులు కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయం చేసినందుకు పేరు,పేరున ముఖ్య అతిథులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తెలిపారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఉస్మానియా ఆసుపత్రికి నూతన అధునీక భవన నిర్మాణంకు మొగ్గు చూపుతున్నందుకు తమ ఆసుపత్రి తరపున,రోగుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారికి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ చెప్పారు.

## బెల్ట్ షాపులు-బార్‌లమీద దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని బంజారహిల్స్, బోరబండ,చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉదయం పూటనే బెల్ట్ షాపులు,బార్‌లమీద దాడులు నిర్వహించి ఏకంగా రూ.1,06,000 ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు బంజారహిల్స్ ఇందిరానగర్‌కు చెందిన పాన్ షాప్ యాజమాని చితూలూరి శ్రీనివాస్ (48)ను,వినా యక్‌నగర్‌కు చెందిన వి. వీరాస్వామిని,ఎం.మల్లేష్‌లను పట్టుకుని వారివద్దనుంచి లిక్కర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఈ. జంగయ్య,సెంట్రల్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బలిదాన్ దివస్ సందర్భంగా చెట్లను నాటిన బీజేపీ నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 23): ఒకే దేశం ఒకే జెండా,ఒకే దేశం ఒకే ప్రధాని,ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఉండాలని, వాటిని సాధించే క్రమములో అఖండ భారతావని కోసం ఢిల్లీ నుంచి కాశ్మీర్ లో త్రివర్ణ పతాకం పతాకం ఎగరవేస్తామని కాశ్మీర్లో అడుగుపెట్టగానే అరెస్టు చేసి అక్కడి ప్రభుత్వం జైల్లో పెట్టడం జరిగిందని, అతనికి అన్న పానీయాలు కూడా ఇవ్వక చిత్ర హింసలు గురిచేసి జైల్లోనే అఖండ భారతం కోసం 1953 జూన్ 23న కాశ్మీర్ లో అసువులు బాసిన భారత మాత ముద్దు బిడ్డ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆదర్శ మహానీయునికి స్మరించుకుంటు ఈ సందర్భంగా బిజెపి మహేశ్వర మండల అధ్యక్షులు సిద్ధోజు మాధవచారి ఆధ్వర్యంలో మహేశ్వర మండలంలో గల అమీర్‌పేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కాసాని వెంకటేష్ గౌడ్, బిజెపి గిరిజన మోర్చా అధికార ప్రతినిధి దేశ్య నాయక్ ,జిల్లాకిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సిహెచ్ యాదయ్య, మండల ఉపాధ్యక్షులు మిద్దే చెన్నారెడ్డి ,అమీర్‌పేట్ గ్రామ బూత్ అధ్యక్షులు చిన్న బిక్షపతి, బుచ్చిబాబు , కంది శీను కృష్ణ గౌడ్, కొత్తపల్లి దయానంద్ గౌడ్, జి మాధవ్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కే నందీశ్వర్, శ్రీశైలం వినోద్ నాయక్ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాలకు రూ.20కోట్ల నిధులను కేటాయించిన సి.ఎం.రేవంత్‌రెడ్డిని సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నేత కె. వేంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో వైభవంగా నిర్వహించే బోనాల ఉత్సవాలకోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.20కోట్లను రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్‌రెడ్డి మంజూరు చేయడంపట్ల ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,లాల్ దర్వాజా మహంకాళి దేవాలయం మాజీ ఛైర్మన్ కె. వేంకటేష్ ప్రత్యేకంగా సి.ఎం. రేవంత్‌రెడ్డినికల్సి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. సి.ఎం.రేవంత్‌రెడ్డినికల్సి తమ విజ్ఞప్తి మేరకు బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ బోనాల ఉత్సవాల కమిటీకి ఛైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,సభ్యులుగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్,డి. శ్రీధర్‌బాబు,రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్యే దానం నాగేందర్‌లను ఏర్పాటు చేసినందుకు సి.ఎం. రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ఃగోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్, ఇటీవల వివాహం చేసుకున్న జంటలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకంకింద అందజేస్తున్న రూ.1,00,116ల చెక్కులను 40 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ మండల అధికార,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్ న్యూస్ఃకార్వాన్ నియోజ కవర్గంకు చెందిన ఓ వికలాంగుడు తాను ఏదుర్కొంటున్న సమస్యను స్వయంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌నుకల్సి తమ గోడును వెళ్ళదీసుకున్నాడు. అందుకు ఆయన వెంటనే స్పందించి తవంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తగిన హామీ ఇచ్చారు.

## రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం

### టెస్కాబ్ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 23) : తెలంగాణ సర్కార్ రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం అని టెస్కాబ్ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన దానిని హర్షిస్తూ ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కూడలి లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి టెస్కాబ్ వైస్ ఛైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం అన్నారు.

# ట్యాంకుబండ్‌పై విగ్రహాన్ని సర్దార్ సర్వాయి పాపన్న ఏర్పాటు చేయాలి

● ఆగస్టు 18న పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి ● జనగామ జిల్లాను పాపన్న జిల్లాగా మారుస్తూ జీవో జారీ చేయాలి ● నెక్లెస్ రోడ్‌లోని నీరా కేఫ్‌కు పర్యాటక శాఖ ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలి ● గోల్కొండ కోటలో 11వ సారి జరిపే కల్లు సాక బోనాలకు రాష్ట్రవ్యాప్తంగా తరలిరావాలి ● గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పాపన్న గౌడ్ జయంతి వచ్చే ఆగస్టు 18 నాటికి ట్యాంక్ బండ్ పై శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పి ప్రభుత్వ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం సంఘం కార్యనిర్వాక అధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ అధ్యక్షతన స్టీరింగ్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ట్యాంక్ బండ్ పై తెలంగాణ విప్లవకారుడు, తొలి తెలుగు చక్రవర్తి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని జయంతి నాటికి నెలకొల్పాలన్నారు. పాపన్న నడయాడిన నేల జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ జనగామ జిల్లాగా నామకరణం చేసినట్లు గా వెంటనే ప్రభుత్వం జీవో జారీ చేయాలన్నారు. గౌడుల ఆత్మా గౌరవ ప్రతీక అయినా హైదరాబాద్ నడిబొడ్డున నెక్లెస్ రోడ్డు లో ఏర్పాటు చేసిన నిరా -కేఫ్ ని ప్రభుత్వం సమాచార, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేస్తూ అభివృద్ధి బాటలో నడిపించేందుకు నిర్ణయం చేయాలన్నారు. అక్రమా ర్కులు పాపన్న కోటలు, స్థలాలు కబ్జా చేయటానికి ప్రయత్నం చేస్తున్నందున వాటిని నివారించేందుకు రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. గౌడ ఐక్య సాధన సమితి ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎంతో వైభవంగా గోల్కొండ కోటలో ఎల్లమ్మ తల్లికి నిర్వహిస్తున్న కల్లు -సాక .బోనాలను నిర్వహిస్తున్నామన్నారు. 11 వ సారి జరపబోయే వేడుకల్లో తెలంగాణ వ్యాపితంగా ఉన్న గౌడ సంఘాలు, బహుజన కులాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా గౌరవ అధ్యక్షురాలు బింగి ఇందిరా గౌడ్ ., రాష్ట్ర అధికార ప్రతినిధి పంజాల నర్సింహా గౌడ్ . రాష్ట్ర కార్యదర్శి బొమ్మెన రాజు గౌడ్, ముఖ్య యువ నాయకుడు తాళ్ల పల్లి లింగయ్య గౌడ్ . ముఖ్యరాష్ట్ర నాయకుడు బాయికాడి ఈశ్వరయ్య గౌడ్, యాదాద్రి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుద్దుల ఆంజనేయులు గౌడ్ , విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలెల బాలక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ఉపశమనం లభిస్తుంది : ఎమ్మెల్యే



గాజులరమారం మేజర్ న్యూస్ : నేటి ఊరుకుల పరుగుల జీవితంలో ప్రతీ మనిషికి ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఆ దిశగా ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని, అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులు సుఖసంతో షాలతో ఉండాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజులరామరం డివిజన్ పరిధి మిథిలా నగర్ లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహి ంచారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ వారి దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శ్రీకర్ గుప్త, ఆలయ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ ఠాగూర్, ధనుంజయ రెడ్డి, ప్రవీణ్, కిరణ్, శ్రీనివాస్ వెలగపూడి, జనార్ధన్, విజయ్, రజిని, పద్మ, ఉమాదేవి, ఉమా, సుభాషిని, సంధ్య, స్థానికులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# టైపిస్టు, స్టెనోగ్రాఫర్ పోస్టులను భర్తీ చేయాలి

## తెలంగాణ రికగ్నైజ్డ్ టైపు రైటింగ్ షార్ట్ హ్యాండ్ అండ్ కంప్యూటర్ అసోసియేషన్ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీఆర్ ఎస్ ప్రభుత్వం హయా ంలో నిరుద్యోగులు తీవ్ర అన్యా యానికి గురయ్యారని తెలంగాణ రికగ్నైజ్డ్ టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ అండ్ కంప్యూటర్ అసోసియేషన్ నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అయిన గ్రూప్ - 3, గ్రూప్ - 4 నోటిఫికేషన్స్ లో టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాలిక ప్రధాన కార్యదర్శి వెంకటేశం కోశాధికారి వివేకులు మాట్లాడారు. జనవరి నెలలో పక్క రాష్ట్రంలోని తమిళనాడులో 2 వేల టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకుందని వారు గుర్తు చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని తమిళనాడు తరహాలో రాష్ట్రంలో టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ నిరుద్యోగులను ఆదుకోవాలని వారు కోరారు. గ్రూప్-2, గ్రూప్ -3, నోటిఫికేషన్లలో ప్రభుత్వం టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులు పెంచాలని కోరారు. 5 ఏళ్లకు ఒక సారి రిలీజ్ చేసే జంబో నోటిఫికేషన్లో 5, 6 పోస్టులతో నిరుద్యోగులను ప్రభుత్వాలు నిరాశపరుస్తున్నాయని ఆవేదన చెందారు. టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ రెండు జంటకళల వృత్తి నైపుణ్యంలో శిక్షణలో ఉత్తీర్ణత సాధించి పట్టాలు పొందిన లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం టెక్నాలజీ, ఐటీ అని తమ వ్యవస్థను నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. టెక్నాలజీకి తాము వ్యతిరేకం కాదని తప్పకుండా టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్తామన్నారు. తమ సమస్యలను పరిష్కరించి టైప్ ఇన్స్టిట్యూట్ లు నిరుద్యోగులను ఆదుకోవాలని ఎస్ బి టేట్ సెక్రటరీ వుల్లయ్య , చైర్మన్ బుర్ర వెంకటేశంలకు విజ్ఞప్తి చేశారు.

# షాదీముబారక్-కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోల్కొండ,ఆసిఫ్‌నగర్ మండల పరిధికి చెందిన షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మి పథకాలకు సంబంధించి శనివారం మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయం దారుస్సలామ్‌లో 156 మంది లబ్దిదారులకు రూ.1,00,116ల చొప్పున చెక్కులను కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ మండల డిప్యూటీ తహసిల్దార్ మహ్మద్ యూనస్,ఆసిఫ్‌నగర్ మండల డిప్యూటీ తహసిల్దార్ డి. సునీల్‌కుమార్,,స్థానిక కార్పొరేటర్‌తోపాటు మండల సిబ్బంది,పార్టీ నేతలు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం వల్లే చేపలు మృతి

## పెద్ద చెరువులో చేపలు మృతి

## పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అధికారుల నిర్లక్ష్యంతో చెరువులో చేపలు మృతి చెందాయని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గోపనపల్లి తండాలో పెద్ద చెరువులోకి చేరిన కాలుష్యంతో ఆక్సిజన్ అందక చేపలు మృతి చెందడంతో ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి వెలువడే కలుషిత నీరు నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా చెరువులోకి విడిచారని, దీంతో చేపలు మృతి చెందాయని అన్నారు. కలుషిత నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే చాలాసార్లు అధికారులకు పిర్యాదు చేసినా చెప్పినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, నగేష్, విక్రమ్, , రంగస్వామి, రంగస్వామి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లవేళల ముందుండి కృషి చేస్తానని, స్థానికంగా నెలకొనీ ఉన్నా.. తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించి, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని నిలబెడతామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# యాదగిరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; యాదగిరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. నూతన కమిటీ చైర్మన్, ఫౌండర్ వి.చిన్న శ్రీశైలం యాదవ్, సలహాదార్లు గా యూత్ ఐకాన్, జుబ్లీహిల్స్ కంటెస్ట్ ఏం.ఎల్.ఏ వి.నవీన్ యాదవ్, నూతన కమిటీ అధ్యక్షులు గా గోపాల్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ గా కె.మనోహర్, వి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రామారావు, జాయింట్ సెక్రటరీ వర్మ, చిరంజీవి, కోశాధికారులుగా గిరిధర్ రెడ్డి, మధు, శ్రీనివాస్ తోపాటు మరిన్ని హోదాలలో పలువుర్ని ఎంపికచేసారు. కార్యక్రమం లో వి.రమేష్ యాదవ్ నూతన కమిటీ ని అభినందించారు.